www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -224 ఆదివారం 16 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం






## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

- హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు
- మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,నవంబర్15 ప్రజావినికిడి** ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే.

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

### బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి

### మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



**హైదరాబాద్,నవంబర్15 ప్రజావినికిడి** విజ యం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయి జాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకు ంటామని ప్రకటించారు.

## కూరగాయల సాగుకు ప్రోత్సాహం

● కొత్తగా 10 వేల ఎకరాల్లో సాగు ● రైతులపై రూ.9,600 నేరుగా సబ్సిడీ ● రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు!

**హైదరాబాద్,నవంబర్15 ప్రజావినికిడి** రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది.




వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును మిగతా2లో...

## బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు

### అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు

### కుల రాజకీయాలను తిరస్కరించింది

### సూరత్ బహిరంగ సభలో ప్రధాని



**నర్మదా,,నవంబర్15 ప్రజావినికిడి** వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సా ముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదా లో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని మిగతా2లో...

## తమ్ముడి ప్రేమ.. అన్నకు శాపం...



### సోదరుడి ప్రేమకు బలైన ఎర్ర రాజశేఖర్.. ప్రేమించిన యువకుడి అన్నను కిడ్నాప్ చేసి హత్య..

### "ఎల్లంపల్లి" ప్రేమ కథలో విషాదం.. నవాబ్ పేట శివారులో ఎర్ర రాజశేఖర్ "దారుణ హత్య"



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పరువు హత్య పై అట్టుడుకుతున్న గ్రామం
తమ్ముడి ప్రేమ అన్నకు శాపంగా మారింది.. సోదరుడు ప్రేమించిన పాపం అతని మెడకు చుట్టుకుంది. ఫలితంగా తమ్ముడిని ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతి తండ్రి చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. ఇది కుల దురహంకారహత్యగా తేలిపోయింది. యాదవ్ కుటుంబానికి చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన దళిత యువకుడు లేవదీసుకోకపోవడంతో రెండు కుటుంబాల మధ్య సాగిన ప్రతీకారాల నేపథ్యంలో కులదృహంకార పరువుహత్య చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర రాజశేఖర్ కుటుంబంలో విషాదం ఇది.ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర రాజశేఖర్ తమ్ముడు చంద్రశేఖర్ గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమించాడు.ఆ అమ్మాయిని ఈ మధ్యకాలంలో హైదరాబాదుకు లేవదీసుకుపోయాడు. అయితే ఆ కోపాన్ని మనసులో పెట్టుకున్న యువతీ తండ్రి కాగు వెంకటేశ్ మరికొందరితో కలిసి అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్ ను టార్గెట్ చేశాడు.గ్రామ శివారులో అతడిని స్పృహ తప్పేలా తీవ్రంగా కొట్టి కాళ్లు చేతులు కట్టి నవాబుపేట శివారులో అటవీ ప్రాంతానికి తరలించి అక్కడ సజీవ దహనం చేశారు. ఈ ప్రేమ వ్యవహారంతో ఏమాత్రం సంబంధం లేకపోయినప్పటికీ యువకుడిని దారుణంగా హతమార్చడం ఇక్కడ విషాదం.ఈ వ్యవహారం షాద్ నగర్ పరిధిలో సంచలనం సృష్టించింది. మరణించిన రాజశేఖర్ గ్రామానికి చెందిన దళిత ఎర్ర మల్లేష్ కుమారుడు.ఈ మల్లేష్ కు నలుగురు కొడుకులు ఉండగా అందులో మూడో కుమారుడు మృతుడు రాజశేఖర్.నాలుగో కుమారుడు చంద్రశేఖర్.ఇతని తండ్రి ఎర్ర మల్లేష్ గతంలో నాగర్ కర్నూల్ ఎంపీ పదవికి పోటీ చేశాడు.ఇతనికి ముగ్గురు భార్యలు ఉండగా ఇద్దరు భార్యలు చనిపోయారు. ప్రస్తుతం ఒక భార్య ఉంది.దళిత కుటుంబానికి చెందిన ఇతని కుమారుడు యాదవ కుటుంబానికి చెందిన భవాని అనే అమ్మాయిని ప్రేమించి లేవ తీసుకుపోయిన వ్యవహారంలో గ్రామంలో ఈ ఇరు కుటుంబాల మధ్య గొడవ ముదిరినట్టు తెలుస్తుంది.ఆ కసిని మనసులో పెట్టుకొని ఈ దారుణానికి ఒడిగట్టినట్లు అర్థమవుతుంది.

### నవాబ్ పేట పోలీస్ స్టేషన్ ఎనమనుగండ్ల గ్రామ శివారులో సజీవదహనం

మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎనుమాన్ గండ్ల గ్రామ శివారులో గుర్తు తెలియని సుమారు 25 నుండి 30 సంవత్సరాల వయసు గల యువకుడిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి అనంతరం శవాన్ని కాల్చివేసినట్లు నవాబుపేట మండల సబ్ ఇన్స్పెక్టర్ విక్రమ్ ఇటీవలే మీడియాకు ఒక ఫోటోను విడుదల చేశారు.ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా మహబూబ్ నగర్ రూరల్



సీఐ గాంధీ నాయక్ సైతం ఈ వ్యక్తిని గుర్తుపట్టి ఆచూకీ చెప్పాలని సోషల్ మీడియా ద్వారా కూడా ప్రచారం చేశారు.చివర కొరకు ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర రాజశేఖర్ హత్యకు గురైన వాడిగా గుర్తించారు. ప్రస్తుతం షాద్ నగర్ పోలీసుల అదుపులో నిందితులు ఉన్నట్లు సమాచారం తెలుస్తుంది.ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా ఇలాంటి సమాచారం తెలియజేయలేదు.

ఎర్ర రాజశేఖర్ ఫిర్యాదు అందిందని పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారని ఇప్పుడే వివరాలు ఏమి చెప్పలేమని అధికారులు పేర్కొంటున్నారు. అయితే రాజశేఖర్ సజీవ దహనానికి గురి కావడంతో గ్రామంలో పరువు హత్య చోటుచేసుకుందని సంచలనం రేకెత్తిస్తుంది. పోలీసులు ఈ హత్య కేసును ఛేదించి మీడియా ముందు వివరాలు చెప్పే అవకాశాలు ఉన్నాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియా పాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

# ఐరాసాలో సంస్కరణలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్ధపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండ్డే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తుచేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్ధమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.

# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా
# దిశగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళ్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023-24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024-25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభంకానున్నాయని వెల్లడించారు. ఇంకా పలువురు దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయని మంత్రి తెలిపారు.

# బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకొవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకీపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో మెదక్ జిల్లారైతులకు చుక్క నీరుకూడా లభించలేదన్నారు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తునే ఉంటుందని కల్వకుంట్ల కవిత తెల్చి చెప్పారు.

# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

**హైదరాబాద్,నవంబర్15 ప్రజావినికిడి** తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

# 'ఐ-బొమ్మ' నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్టు

## 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు



న్యూఢిల్లీ **నవంబర్15 ప్రజావినికిడి**
దేశవ్యాప్తంగా విడుదలైన సినిమాలను, ఓటీటీ కంటెంట్లను గంటల్లోనే పైరసీ చేసి విడుదల చేస్తున్న 'ఐ-బొమ్మ' నిర్వాహకుడు ఇమ్మడి రవికి హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టు రెండు వారాల రిమాండ్ విధించింది. కూకట్‌పల్లిలోని ఒక ఫ్లాట్‌లో ఉండగా సైబర్ క్రైమ్ పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఇమ్మడి రవిని పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.ఇమ్మడి రవి నిన్ననే ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. కూకట్‌పల్లిలోని రెయిన్ విస్టా ఫ్లాట్‌లో ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతను కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐ-బొమ్మ నిర్వహిస్తున్నాడు. అతడి స్వస్థలం విశాఖపట్నం. అతడి ఫ్లాట్ నుంచి పెద్ద మొత్తంలో హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు, సినిమాలకు సంబంధించిన హెచ్‌డీ ప్రింట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అప్‌లోడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న కొన్ని సినిమాల కంటెంట్‌ను హోల్డ్ చేశారు.

# రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

**హైదరాబాద్,నవంబర్15 ప్రజావినికిడి** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

# పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్,నవంబర్15 ప్రజావినికిడి** తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా 13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

**హైదరాబాద్,నవంబర్15 ప్రజావినికిడి** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిశారు.

# కూరగాయల సాగుకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు-విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలను కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుంది. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంచి మార్కెట్లలో ధరలను స్థిరంగా ఉంచేందుకు ఈ ప్రోత్సాహక పథకం కీలకమవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది.

# విద్యాపీఠంను వేదపాఠశాలనకు అనుసంధానం

## : యాదగిరిగుట్ట ఈవో





**ప్రజావినికిడి,(యాదగిరిగుట్ట):** శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా టెంపుల్ సిటీ నందు వేదపాఠశాల నిర్మించబడుచున్నది. ఈ దేవస్థాన సంస్కృత విద్యాపీఠంను కూడా వేదపాఠశాలనకు అనుసంధానం చేసి సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు తయారు చేసి ప్రభుత్వంనకు నివేదించబడును. కార్యనిర్వహణాధికారి ఆదేశముల ప్రకారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారి, ఇతర అధికారులు శనివారం పరిశీలన చేసియునారు. దేవస్థాన సంస్కృత విద్యాపీఠం ఎంతో ప్రాధాన్యం కలిగినది. వేదాధ్యయనం, సంస్కృత విద్యాభివృద్ధి యాదగిరిగుట్ట దేవస్థానం ధ్యేయాలలో ఒకటి. కావున సంస్కృత విద్యాపీఠం వేదపాఠశాలను ఒకే చోట ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేసే క్రమంగా చర్యలు గైకొవలెనని ప్రభుత్వంనకు నివేదించబడును. ఇటీవలనే కార్యనిర్వహణాధికారి డిప్యూటీ ఈవో, ఇంజినీర్లు సంబందిత అధికారులతో దేవస్థాన సంస్కృత విద్యాపీఠంను పరిశీలించి గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు గైకొనబడినవి. అందులో భాగంగా ఉపయోగించలేకపోయిన టాయిలెట్లు పునరుద్ధరణ, మరమ్మత్తులు అవసరమైన ప్రాంతాల్లో తక్షణ మరమ్మత్తులు, అదనపు ఫ్యాన్ల ఏర్పాటు,శుభ్రత, హైజీన్ పై ప్రత్యేక దృష్టి,సేఫ్టీ సంబంధిత లోపాల పరిష్కారం వంటి చర్యలు చేపట్టబడ్డాయి. మరిన్ని అవసరమైన సవరణలు,శాశ్వత మార్పులు,విద్యార్థుల సౌకర్యాల కోసం ఇంజినీరింగ్ విభాగానికి ఆదేశాలు ఇవ్వబడినవి. దేవస్థానం ఎల్లప్పుడూ సంస్కృత పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. విద్యార్థుల శ్రేయస్సు కోసం కావాల్సిన సదుపాయాలు, భవనాలు,అధ్యయన సామగ్రి,వసతులు అందించడంలో గరుడా ట్రస్ట్ ద్వారా కూడా పూర్తి స్థాయిలో సహాయం అందిస్తామన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు సహకార సంస్థలు..

## పోచంపల్లి కో- ఆపరేటివ్ బ్యాంకు లో 72వ సహకార వారోత్సవాలు..

### చైర్మన్ తడక రమేష్ సి.ఇ.ఓ సీత శ్రీనివాస్..




**ప్రజావినికిడి,(భూదాన్ పోచంపల్లి):** దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు సహకార సంస్థలుసహకారం అందిస్తున్నాయని చైర్మన్ తడక రమేష్ సి.ఇ.ఓ సీత శ్రీనివాస్ అన్నారు.పోచంపల్లి కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కేంద్ర కార్యాలయం నందు 72వ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సహకార వారోత్సవ జెండాను బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. తదనంతరం సహకార గీతాన్ని ఆలపించడం జరిగింది.దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు సహకార సంస్థలు విశేష తోడ్పాటు నందిస్తున్నాయని సి.ఇ.ఓ సీత శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ తడక రమేష్,వైస్ చైర్మన్ భారత రాజేంద్ర ప్రసాద్,డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం ఏలె హరిశంకర్,సూరిపల్లి రమేష్,రాపోలు వేణు,గుండు కాన కర్నాటి భార్గవి,కొండమడుగు ఎల్లస్వామి,బిట్టు భాస్కర్,మక్తాల నర్సింహ సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్,మేనేజర్ రచన,శ్రీనివాస్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కడపల్ల సోమేశ్వర్ జన్మదిన వేడుకలు



**ప్రజావినికిడి, (ముషీరాబాద్):** రాష్ట్ర వీర శైవ లింగాయత్ బలిజ సంఘం యువజన ప్రధాన కార్యదర్శి కడపల్ల సోమేశ్వర్ పుట్టినరోజు వేడుకలను సుందర కళా విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్,రాష్ట్ర అధ్యక్షులు దినేష్ పాటిల్,డిసిప్లిరి కమిటీ చైర్మన్ శెట్టి శివ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచప్ప,కోశాధికారి పట్లోళ్ల శివచరణ్, సెంట్రల్ కమిటీ సభ్యులు గాజుల శివకుమార్,యువజన విభాగం అధ్యక్షులు భారత్,యువజన కన్వీనర్ దూది ప్రవీణ్, కోశాధికారి మహేష్,కో ఆర్డినేటర్ శివ,యూత్ సలహా దారులు గూడూరి రవి, మహిళ గౌరవ అధ్యక్షురాలు,సూర్య శ్రావణి,అధ్యక్షురాలు విద్యుత్ లత,ప్రధాన కార్యదర్శి అశ్విని, కోశాధికారి నందన, ఉపాధ్యక్షులు కోటి వీరమని,రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నే రాజశేఖర్,కే.బసవరాజు,పృథ్వి రాజు,అల్పాటి రాజకుమార్,రాష్ట్ర మీడియా కొట్టే మహేష్,జీహెచ్ఎంసి ప్రెసిడెంట్ ఆవుటి మధు సూదన్,ప్రధాన కార్యదర్శి,జిఆర్పి రఘు,బి.సతీష్, సతీష్ శశివర్ధన్, సంతోష్,నవీన్ తదితరులు రాష్ట్ర నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డా: అజయ్ కుమార్ యాదవ్



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** కర్నూల్ జిల్లా కేంద్రంలో కర్నూల్ కన్వెన్షన్ (బై రెడ్డి ఫంక్షన్ హాల్) లో నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం చర్ల ఇటిక్యాల గ్రామానికి చెందిన వసంత అరుణ ప్రభావతి,వసంత్ కుమార్ యాదవ్ దంపతుల కూతురు వసంత చరిత యాదవ్,క్యాతం శ్రీకాంత్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ సేవా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గోరెంట్ల సత్యనారాయణ యాదవ్,దివాకర్ యాదవ్ లు వధూవరులను ఆశీర్వదించారు.

## ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి




**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 16,** వాజేడు మండల కేంద్రంలో ఎంపిపిఎస్ నాగారం పాఠశాల యందు గిరిజన పోరాట యోధుడు శ్రీ భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా పూలతో సత్కరించిన ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ఇర్ప బాలాజీ వారు మాట్లాడుతూ,గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి సంస్కృతి సంప్రదాయాలు హక్కులు చట్టాలు కాపాడాలని వారన్నారు అదేవిధంగా బిర్సా ముండా ఉద్యమ స్ఫూర్తి ఎంతో గొప్పదని కొని ఆడారు బిర్సా ముండా 1875 సంవత్సరం నవంబర్ 15న జార?ండ్ లో ఉలిహాత్ గ్రామంలో జన్మించాడు ఆయన అతి చిన్న వయసు నుండి ఉద్యమ స్ఫూర్తి అటవీ సంపద భూమి హక్కుల పరిరక్షణ భూమిపైన గిరిజనులకు ఉన్న హక్కులను స్థానిక భూసాములు బ్రిటిష్ వారు లాక్కోవడం తీవ్రంగా ఖండించారు. వారిని ఎదిరించిన మహాయోధుడు బిర్సా ముండా అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింత మనోజ్ కుమార్ ఏటిఏ వాజేడు మండలం అధ్యక్షులు మడే జనార్ధన్ ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు బోదెబోయిన సురేష్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో చేసే దీపారాధన వల్ల ఆధ్యాత్మికంగా ఉన్నతి కలుగుతుంది..





**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**అంగరంగ వైభవంగా కార్తీక కోటి దీపోత్సవం..**

**హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్,కౌన్సిలర్ లు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** కార్తీక కోటి దీపోత్సవం కేవలం దీపాలు వెలిగించే వేడుకనే కాదని ఇదివెలుగు,శాంతి, అధ్యాత్మికతకు ప్రతీకగా భావించబడే గొప్ప సంప్రదాయ వేడుక అని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని హాజిపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన కార్తీక కోటి దీపోత్సవ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,కార్తీక కోటి దీపోత్సవం యొక్క ముఖ్య ప్రాముఖ్యత కార్తీక మాసంలో శివుడు,విష్ణువు, కృష్ణుడిని పూజించడం,దీపాలు వెలిగించడం ద్వారా సకలపాపాలు తొలగి,మోక్షం లభిస్తుందని మనందరి నమ్మకమని,కోటి దీపోత్సవం ఒక ఆధ్యాత్మిక ఉత్సవంగా,భక్తి భావాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తుందని అన్నారు.షాద్ నగర్ పట్టణంలో ఇంత భారీ ఎత్తున మహిళాలు అందరూ ఒకే చోట చేరి దీపాలు వెలిగించడం కొరకు నిర్వహకులు చేసిన ఏర్పాట్లు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్,మాజీ కౌన్సిలర్స్ కానుగ అనంతయ్య,మాధురి నంద కిషోర్,ప్రేమలత యుగేందర్, పాలమాకుల చెన్నయ్య,నాయకులు చెంది మహేందర్ రెడ్డి,ఎలికట్ట శేరి శ్రీనివాస్ రెడ్డి,లింగం,చత్రపతి శివాజీ కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ రద్దు..

## డిసెంబర్ లో రాష్ట్ర మహాసభలు.. -రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు..






**ప్రజావినికిడి,(హైదరాబాద్):నవంబర్ 15,** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తృతీయ మహాసభలు డిసెంబర్ లో జరపాలని ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్ణయించింది. కాలపరిమితి ముగిసినందున ఫెడరేషన్ రాష్ట్ర కమిటీని పూర్తిగా రద్దు చేస్తూ తీర్మానించింది. రాష్ట్ర మహాసభల నిర్వహణకు కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ సమావేశం తీర్మానించింది. శనివారం హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు,రాష్ట్ర కౌన్సిల్,నేషనల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ను సంఘం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వ్యవస్థాపక సభ్యుల సమావేశం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అదేవిధంగా 2025-27 సంవత్సరాలకు గాను రాష్ట్ర అధ్యక్షుడి నేతృత్వంలో జరిగిన జిల్లాల మహాసభల్లో ఎన్నికైన జిల్లా కమిటీలు యథావిధిగా కొనసాగించాలని సమావేశం తీర్మానించింది. ఇప్పటివరకు మహాసభలు జరగని జిల్లాల్లో ఉన్న అన్ని పాత కమిటీలను రద్దు చేస్తూ తీర్మానించింది. త్వరలో ఆయా జిల్లాల్లో అడ్ హక్ కమిటీలు వేసి జిల్లా మహాసభలు జరపాలని,నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ స్కీం అమలు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య,వైద్య సదుపాయం కల్పించాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

**బసవ పున్నయ్య తొలగింపుకు రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఆమోదం**

ఫెడరేషన్ ను విచ్ఛిన్నం చేసి నవతెలంగాణలో పనిచేస్తున్న జర్నలిస్టులను,రాష్ట్ర నాయకులను, ఫెడరేషన్ సభ్యులను తప్పుదారి పట్టిస్తూ సంఘానికి సంబంధించిన లెక్కలు చెప్పకుండా సంఘం యొక్క కార్యక్రమాలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన బసవ పున్నయ్యను తొలగిస్తూ రాష్ట్ర అత్యవసర సమావేశం చేసిన తీర్మానాన్ని ఈ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన సభ్యత్వ రుసుము లెక్కలు చెప్పకుండా,డైరీ, మ్యాగజిన్ ద్వారా ఫెడరేషన్ కు వచ్చిన ఆదాయం లెక్కలు చూపకుండా,జిల్లాల మహాసభలు జరపకుండా అడ్డుకుంటూ, సంఘాన్ని విచ్ఛినం చేసిన అతన్ని ఫెడరేషన్ నుండి శాశ్వతంగా బహిష్కరించడాన్ని సభ్యులందరూ విస్తృతస్థాయి ఏకగ్రీవంగా ఆమోదించారు. బహిష్కరణకు గురైన బసవ పున్నయ్య కు ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని సమావేశం స్పష్టం చేసింది. ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని సమావేశం తీర్మానించింది.ఈ విషయాన్ని జర్నలిస్టులు,ఫెడరేషన్ శ్రేయోభిలాషులు గ్రహించాలని విజ్ఞప్తి చేసింది. టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో ఆయన కార్యక్రమాలు చేస్తే..అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యతలను రాష్ట్ర కన్వీనింగ్ కమిటీకి అప్పగించింది.

**రాష్ట్ర మహాసభల కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర తృతీయ మహాసభల నిర్వహణ,ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఎనిమిది మందితో రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో కన్వీనర్ గా మామిడి సోమయ్య, కో- కన్వీనర్లుగా పులిపలుపుల ఆనందం,బండి విజయ్ కుమార్,ఎం. యాదగిరి,వల్లాల జగన్,ఆర్.వెంకటేశ్వర్లుతన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు,కర్ర అనిల్ రెడ్డి,జి.వెంకటేశ్వర్లు ఉన్నారు.అదేవిధంగా సంఘం జాతీయ వ్యవహారాల కమిటీ కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్టు కూసం సారంగపాణి ని సమావేశం నియమించింది.

# మలబార్ గోల్డ్ డైమండ్ షోరూంలో 15 నుండి 23 వరకు "బ్రైడల్ జ్యువెలరీ షో"







**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్) :** ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, తమ"బ్రైడల్ జ్యువెలరీ షో" ని మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ హిమాయత్ నగర్ షోరూంలో ప్రారంభించారు. ఈ బ్రైడల్ జ్యువెలరీ షో నవంబర్ 15 నుండి 23వ తేదీ వరకు నిర్వహించబడుతుందిఈ ప్రచారానికి ఎంపిక చేసిన ఇతివృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు,విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలనుప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి. భారత దేశంలో వివాహం అనేది రోజుల తరబడి చేసుకొనే అతి పెద్ద వేడుక. ఎన్నో కుటుంబాలు ఎందరో బంధువులు విచ్చేయడం,తమఆచార వ్యవహారాలతో ఒకరినొకరు గౌరవించుకోవడం, ఆలింగనాలు పలకరింపులతో కూడిన ఉద్విగ్న క్షణాలు,ఎటు చూసినా జనసందోహంతో అదొక పెద్ద వేడుక. ఈ అసాధారణ పరిస్థితిని సైతం సానుకూల మార్గంలో ముందుకు తీసుకెళ్తూ,నేటి వధువు కోసం మలబార్ గోల్డ్ డైమండ్స్ ఒక సరికొత్త ధోరణి నెలకొల్పింది, తన వివాహం తనకెప్పటికీ సుమధురమని ఈ ప్రదర్శన సందేశంతో ముందుకు వచ్చింది. కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాలసేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్. అంతే కాకుండా, మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు,హస్త కళారూపాలఆభరణాల బ్రాండ్ 'డివైన్'వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్'అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకున్నాయి. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ అనే ప్రచారం ప్రారంభించింది ఇందులో భాగంగా భారత దేశ వ్యాప్తంగామలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూములలో ఒకే ఉత్తమమైన ధర వినియోగదారులకి అందించడం జరుగుతుందనినిర్వాహకులు తెలియజేసారు. మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా,తమ వినియోగదారులకు 12 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైనతయారీ ధర,రాళ్ల బరువు,నికర బరువు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచితనిర్వహణ,పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ, వజ్రాభరణాలపై 100 శాతం విలువలభిస్తుంది. బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు,నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ,జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్,జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైనమూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ గురించి..విభిన్నవ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ డైమండ్స్. భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్,నేడు 410కి పైగా షోరూములు, 14 హోల్ సేల్ యూనిట్లు, కార్యాలయాలు,డిజైన్ కేంద్రాలు,ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా,కెనడా, యూకే,యూఎస్ఏ,మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్ వంటి 14 దేశాల్లో బలమైన రిటైల్ నెట్ వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగాఅతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్ లో19వ స్థానం కైవసం చేసుకుంది.

## రామేశ్వరం బండ రికార్డ్ సెక్షన్ కాలనీలో ఎస్పీ ఆదేశాల మేరకు

# పోలీసులు కార్డెన్స్ సర్చ్ నిర్వహణ







**ప్రజావినికిడి,(పటాన్చెరు):** సంగారెడ్డి జిల్లాపటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రేశం మున్సిపల్ రామేశ్వరం బండ, వికార్ సెక్షన్ కాలనీలో ఉదయం సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ప్రభాకర్ మాట్లాడుతూ రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీలు సేఫెస్ట్ కాలనీగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ను నిర్వహించామన్నారు. నేరాలను దృష్టిలో పెట్టుకొని కాలనీలో అనుమానంగా కనిపించిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. మాదక ద్రవ్యాలు నియంత్రణ అలాగే సైబర్ నేరాలు,రోడ్ ప్రమాదాల పై కాలనీ వాసులకు పోలీస్ శాఖ వారు అవగాహన కల్పించారు. ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు తెలిసిన తమకు సమాచారం ఇచ్చి సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 78 వాహనాలను సీజ్ చేసినట్టు డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో 15 మంది సిఐలు,30 మంది ఎస్సైలు,250 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి

# దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**శ్రీ సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాల్లో పాల్గొన్న భక్తులు**

**భక్తులకు అన్నదానం చేసిన గుడ్ల నవీన్,కుర్ర భాను,గోనాబత్తుల రామకృష్ణ మిత్రుల బృందం**

**ప్రజా వినికిడి,(షాద్ నగర్):** మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు,రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ,ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాలయంలో భక్తులు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. పట్టణానికి చెందిన గుడ్ల నవీన్, కుర్ర భాను,గోనాబత్తుల రామకృష్ణ మిత్రుల బృందం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా బాలానగర్ కు చెందిన శివపార్వతి నందీశ్వర్ రెడ్డి దంపతులు అన్నదానానికి 10 కేజీల పెరుగును అందజేశారు. ఈ సందర్భంగా వారికి దేవాలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్,ఎంసాని



నర్సింలు,అనుమారి వెంకటయ్య, జి.వసంతరావు, బాలానగర్ అనంతరెడ్డి,అన్నారం రఘు గౌడ్,గడ్డమీద రమేష్ ముదిరాజ్, దామోదర్ యాదవ్,శంకర్ గౌడ్, యాదగిరి,రఘునందన్ రెడ్డి,క్యూసెట్ శ్రీనివాస్,సుప్ప నర్సింలు, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య,వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య,యాదగిరి, నందీశ్వర్ రెడ్డి,నర్సింగ్ యాదవ్,పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్, జగన్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్,శ్రీనివాస్,రమేష్, రవి,హనుమంత్ రెడ్డి,రవీందర్, నరసింహులు,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ లను ప్రభుత్వం ఆదుకోవాలి..

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్) :** పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ లను రాష్ట్ర ప్రభుత్వ ఆదుకోవాలని హైదరాబాద్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఛైర్మెన్ కంది మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కోరారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పవర్ లిఫ్టింగ్ పోటీలను గ్రేటర్ హైదరాబాద్లో 56 జిమ్ములు కలిసి హైదరాబాద్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించి గెలుపొందిన ఛాంపియన్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన వార్ డిసెంబర్ 19న ఖమ్మం జిల్లాలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించ బడతాయి. అక్కడ పోటీలో విజయం పొందిన లిఫ్టర్లను జనవరి 7న హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలో పాల్గొంటారు. విజేతలైన లిఫ్టర్లకు జాతీయ పురస్కారాలు ఇవ్వబడతాయని హైదరాబాద్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఛైర్మెన్ కంది మోహన్ రెడ్డి, అధ్యక్షులు ఎం.త్యాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం తమకు చేయుటనిస్తే అంతర్జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్ పోటీలో పాల్గొనేందుకు కృషి చేస్తామన్నారు. ఎంతో మంది క్రీడాకారులు కష్టపడి పోటీలో పాల్గొని విజేతలు అవుతున్నారు. కాని వారి దైనందిన జీవితాల్లో ఎలాంటి వెలుగులు రావడం లేదని అవేదన వ్యక్తం చేశారు. అసోసియేషన్,కొంత మంది దాతల ద్వారా తమకు కలిగినంత చేయుట నివ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి అంతర్ జాతీయ స్థాయిలో గెలుపొందిన క్రీడా కారులకు ప్రభుత్వ ఉద్యోగాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమకు చేయుటనిస్తే అసోసియేషన్ ద్వారా ఎంతో మంది క్రీడా కారులను వెలుగులోకి తీసుక రావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ ప్రధాన కార్యదర్శి కె.దయానంద్ రెడ్డి, కోశాధికారి కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.




## రష్యాలోని ప్రతిష్టాత్మక "డెర్జావిన్ రీడింగ్స్" సదస్సులో మహీంద్రా యూనివర్సిటీ విద్యార్థులకు గ్లోబల్ గుర్తింపు

**ప్రజావినికిడి, (హైదరాబాద్):** మాస్కోలో నిర్వహించిన ఎక్స్ ఐ ఎక్స్ ఇంటర్నేషనల్ సైంటిఫిక్ అండ్ ప్రాక్టికల్ కాన్ఫరెన్స్ డెర్జావిన్ రీడింగ్స్ లో మహీంద్రా యూనివర్సిటీ న్యాయ పాఠశాల విద్యార్థులు భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించడం దేశానికి గర్వకారణంగా నిలిచింది. రష్యాలో అత్యంత ప్రభావశీలమైన ప్రతిష్ఠాత్మక న్యాయ వేదికలలో ఒకటైన ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రతినిధులు, మంత్రులు,న్యాయ పండితులు,విధాన నిపుణులు అకాడమిక్ నాయకులు పాల్గొన్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమంలో రష్యా ప్రభుత్వ ప్రముఖ నాయకులు కీలక ప్రసంగాలు చేశారు. రష్యా న్యాయశాఖ మంత్రి కాన్స్టాంటిన్ చుయ్‌చెంకో, ఆల్%–%రష్యన్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ జస్టిస్ 55 ఏళ్ల ప్రయాణాన్ని వివరించి, అది ఎలా ప్రముఖ న్యాయ విద్యా కేంద్రంగా ఎదిగిందో ప్రశంసించారు. న్యాయ విద్య దేశాల భవిష్యత్తును నిర్మించడంలో, ప్రజాస్వామిక సంస్థలను బలపడించడంలో కీలకమైన పాత్ర పోషిస్తుందని ఆయన గుర్తుచేశారు. రష్యా ఇన్వెస్టిగేటివ్ కమిటీ ఛైర్మన్ అలెగ్జాండర్ బస్త్రికిన్ కూడా విశ్వవిద్యాలయం సమాజానికి చేసిన కృషిని ప్రశంసించి, దేశవ్యాప్తంగా ముఖ్యమైన రాష్ట్ర బాధ్యతలు నిర్వహిస్తున్న దాని మాజీ విద్యార్థులను కొనియాడారు. వారి సందేశాలు సదస్సుకి బలమైన మేధోపరమైన పునాది వేసాయి. ఈ కార్యక్రమం అంతర్జాతీయ స్థాయిలో ఎంతటి ప్రాముఖ్యత కలిగిందో స్పష్టం చేశాయి. ఈ విశిష్ట గ్లోబల్ వేదికలో భారత ప్రాతినిధ్యం గర్వకారణంగా నిలిచింది. మహీంద్రా యూనివర్శిటీకి చెందిన నాలుగో సంవత్సరం బిఏ ఎల్.ఎల్.బి (హాన్స్.) విద్యార్థి ఖ్వాజా మొయిన్, సామాజిక విలువలు, వ్యతిరేక విలువలు, వివిధ నాగరికతలలో వాటిని ఆకృతీకరించే న్యాయ నిర్మాణాలపై ప్రత్యేకంగా నిర్వహించిన సెషన్‌లో తన ప్రసంగాన్ని అందించారు. అలాగే, వెంకట్ సాయిరామ్ డోరా సమాచార భద్రత వ్యక్తిగత డేటా పరిరక్షణ అంశంపై తన ప్రసంగాన్ని అందించారు.




## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది :ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్ నగర్ నందు నివాసం ఉండే సైదమ్మ ఎముకల కండరాలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 3,00,000(మూడు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,ముద్దగోని సతీశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుమారుడు సాయిబాబు కు 3,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

## కార్తీక మాసం వనభోజనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**ప్రజావినికిడి .(షాద్ గర్**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఐనోలులో.. పటాన్చెరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక మాసం వనభోజనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఆర్యవైశ్యుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు

**పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి,ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**



**ప్రజా వినికిడి,(రంగారెడ్డి):** జిల్లాలోని మహేశ్వరం నియోజకవర్గం అమీర్ పేట గ్రామంలోని వెంకటేశ్వర ఆలయంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అందరికి మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,భక్తులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టి అండ్ టిఫిన్ సెంటర్ లో

# అయ్యప్ప స్వాములకు అల్పాహారం లభ్యం



**ప్రజావినికిడి,(దిల్సుక్ నగర్):నవంబర్15,**



దిల్షుక్నగర్ లోని దుర్గా నగర్ కాలనీ దుర్గామాత ఆలయం పక్కన పిల్లర్ నెంబర్ 1541ఎదురుగా ప్రొపరైటర్ గురుస్వామి నగేష్ గౌడ్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టి అండ్ టిఫిన్ సెంటర్ లో అయ్యప్ప స్వాములకు అల్పాహారం చాలా తక్కువ ధరకే అందిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,మావద్ద సుచి శుభ్రతతో సరికొత్త రుచితో కేవలం 30 రూపాయలకు ఏదైనా ఐటమ్ లభిస్తున్నట్లు తెలిపారు.అయ్యప్ప స్వాములే ఈ వంటకాలు అన్ని తయారు చేస్తారని అన్నారు.అయ్యప్ప స్వాములకు మంచి రుచిగల అల్పాహారం అందించాలనే లక్ష్యంతో గత 17 ఏళ్ల నుండి ఇక్కడ అల్పాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.అయితే మా వద్ద ఇడ్లీ,గీ ఇడ్లీ, దోష,పాలకూర వడ, పూరి,మైసూర్ బోండా, సెట్ దోశ ప్రత్యేకంగా మా వద్ద స్పెషల్ అని అన్నారు. హైదరాబాదులోని వివిధ ప్రాంతాల నుండి అయ్యప్ప స్వాములు అత్యధికంగా ఇక్కడకి విచ్చేసి అల్పాహారం తీసుకుంటారని అన్నారు.కావున అయ్యప్ప స్వాములు ఇక్కడికి విచ్చేసి మీకు నచ్చిన అల్పాహారం తీసుకోవాలని సూచించారు.అట్లాగే అన్ని శుభకార్యాలకు, అయ్యప్ప స్వాముల పూజలకు క్యాటరింగ్ ఆర్డర్స్ తీసుకుంటామని అన్నారు.మరిన్ని వివరాల కొరకు 8303365529 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.ఇక్కడ చాలా సుచి శుభ్రతతో మంచి రుచితో అయ్యప్ప స్వాములకు అల్పాహారం అందిస్తున్నారని అయితే ఈ చుట్టుపక్కల ప్రాంతంలో ఈ విధంగా ఎక్కడ టేస్ట్ లేదని పేర్కొంటూ అక్కడికి రెగ్యులర్ గా వచ్చే అయ్యప్ప స్వాములు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# అర్హులైన న్యాయవాదులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

కాంగ్రెస్ మ్యానిఫెస్టో హామీ మేరకు రాష్ట్రం లోని అర్హులైన న్యాయవాదులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలనిహై కోర్ట్ సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన రాష్ట్ర ముఖ్య మంత్రికి ఆన్ లైన్ ద్వారా వినతి పత్రం పంపించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ,రాష్ట్రం లోని వివిధ కోర్టుల్లో 40 వేల మంది న్యాయవాదులు తమ సేవలు అందిస్తున్నారని వివరించారు. అందులో 10 వేల మంది పేద లాయర్లు ఇళ్లు లేక.అద్దెలు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రాజేంద్ర నగర్ లో నూతనంగా చేపడుతున్న హైకోర్టు సమీపంలో ప్రభుత్వం 30 ఎకరాల స్థలం కేటాయించి అపార్టుమెంట్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తెలంగాణ అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ ను అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో న్యాయవాదులు గంగా వత్ నవీన్.ఇరుకు మహేందర్ పాల్గొన్నారు.

# మమత నగర్ పార్కులో చుట్టూ ఫెన్సింగ్,వాకింగ్ ట్రాక్..ఏర్పాటు..

**ప్రజావినికిడి,(నాగోల్):**



శనివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని మమత నగర్ పార్కులో చుట్టూ ఫెన్సింగ్,వాకింగ్ ట్రాక్, కలరింగ్ వంటి అభివృద్ధి పనులను రూ.5లక్షల వ్యయంతో ప్రారంభించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్... ఈ కార్యక్రమంలో మమత నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీధర్, ఉపాధ్యక్షులు ప్రభావతి,జనరల్ సెక్రటరీ సురేఖ,ట్రెజరర్ శ్రీనివాస్ గౌడ్, సభ్యులు రామ్మోహన్, శ్రీలత,మహేష్,కార్తిక్, అమర్,శ్రీను, రామాచారితదితరులు పాల్గొన్నారు.కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ గారు మాట్లాడుతూ,కాలనీ ప్రజలు ఆరోగ్యకరంగా వ్యాయామం చేయడానికి,కుటుంబ సభ్యులు ప్రశాంతంగా విహరించడానికి పార్కులు ఎంతో ఉపయోగపడతాయనిఅందుకే మమత నగర్ పార్కును మరింత అందంగా తీర్చిదిద్దేందుకు ఈ అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. పార్క్‌లో ఫెన్సింగ్ ఏర్పాటు ద్వారా భద్రత పెరిగేలా,వాకింగ్ ట్రాక్ ద్వారా కాలనీ ప్రజలకు ఆరోగ్యకర వాతావరణం కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అలాగే త్వరలోనే పార్కులో మరిన్ని ప్రజావసర సదుపాయాలు, మొక్కల నాట్లు, అదనపు లైటింగ్ వ్యవస్థ,పిల్లల కోసం ప్లే ఏరియా ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.కాలనీ నివాసుల నుండి వస్తున్న సూచనలను ఆమోదించి వరుసగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు.స్థానిక కాలనీ కమిటీ సభ్యులు కార్పొరేటర్ కు ధన్యవాదాలు తెలుపుతూ,మమత నగర్ పార్కు అభివృద్ధి ద్వారా కాలనీకి కొత్త అందం, మంచి వాతావరణం లభించనుందని, పిల్లలు,పెద్దలు, మహిళలు కోసం ఇది ఒక మంచి కల్చరల్ %ဃ% రిక్రియేషన్ స్పాట్‌గా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ జిహెచ్ఎంసి సిబ్బంది,స్థానిక నాయకులు,కాలనీ మహిళా సభ్యులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను గ్రామ గ్రామన నిర్వహించండి..

**నియోజకవర్గంలో సీపీఐ జీపు జాతాను ప్రారంభిద్దాం - సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు పిలుపు**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**



సిపిఐ శతజయంతి ఉత్సవాలను సిపిఐ గ్రామ శాఖలలో మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలని అలాగే సిపిఐ జీపు జాతను చేపట్టాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం శ్రీనుఅధ్యక్షతన శనివారం షాద్ నగర్ లో నియోజకవర్గ సమావేశం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర సమితి సభ్యుడు బుద్ధుల జంగయ్య తో కలిసి ఆయన పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్నదని 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో మన షాద్ నగర్ నియోజకవర్గంలో కూడా ఘనంగా నిర్వహించాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఐ ఏర్పడిన తర్వాత భారత దేశంలో భూస్వాములకు వ్యతిరేకంగా దోపిడీదారులకు వ్యతిరేకంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూనే ప్రజలకు అండగా నిలిచిన పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు షాద్ నగర్ నుండి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు ప్రజలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు జంగయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం శ్రీను మండల కార్యదర్శి ఎం.గోవింద్ నాయక్ వెంకటేష్,ఎండి షకిల్ గడ్డం జంగయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ సహాయ కార్యదర్శి ఆకాష్ ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి చంద్రబాబు బీకేఎంయు జిల్లా నాయకుడు డి. ఎల్లయ్య సీనియర్ నాయకురాలు సీనియర్ నాయకురాలు యామిని తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో ముగిసిన స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమం

**స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో పలు కేసులు రాజీ -కేసుల పరిష్కారంలో పోలీసులు న్యాయవాదులు**

**సహకరించిన ప్రతి ఒక్కరిని అభినందించిన అదనపు జిల్లా సెషన్స్ జడ్జి మండలం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** వివిధ కేసుల పరిష్కారం దిశగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమం అదనపు జిల్లా అలాగే సెషన్స్ జడ్జి అదేవిధంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి ఆదేశాలతో ప్రారంభమై శనివారం రోజు సాయంత్రం ముగిసింది. స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,పట్టణ న్యాయవాదులు,పోలీసు సిబ్బంది,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.రాజీమార్గమే రాజమార్గంగా సాగిన స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులు పాల్గొని వివిధ క్రిమినల్ కేసులలో రాజీ కుదుర్చుకున్నారు. ప్రత్యేకంగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో నేరం ఒప్పుకున్న కేసులకు గాను 92 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా,71 క్రిమినల్ కేసులలో కక్షిదారులు రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకోగా మొత్తం 163 క్రిమినల్ కేసులు పరిష్కరించబడ్డాయి.. స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా కేసుల పరిష్కారానికి చొరవ చూపిన న్యాయవాదులను మరియు పోలీసులను,కోర్టు సిబ్బందిని అదనపు జిల్లా అలాగే సెషన్స్ జడ్జి,మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి అభినందించారు.

# పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం

## -రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మంబ్యూరో/నవంబర్15 ప్రజావినికిడి** నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలిలిఖమ్మం లకారం ట్యాంక్ బండ్ లో చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి తుమ్మలపరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం మెరుగుగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.



మంత్రి, శనివారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని లకారం ట్యాంక్ బండ్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో అంతర్గతంగా పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉందని, పారిశుద్ధ్య నిర్వహణలో స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని అన్నారు.


గోల్లపాడు ఛానల్, లకారం చెరువు, డంపు యార్డ్, కలెక్టరేట్, బస్టాండ్ పరిస్థితులను అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేసుకుని బాగు చేయడం జరిగిందని అన్నారు. రోడ్ల విస్తరణకు ప్రజలు సహకరించాలని, రోడ్ల విస్తరణతో అభివృద్ధి వేగంగా జరుగుతుందని, వ్యాపారాలు బాగుపడతాయని అన్నారు. లకారం చెరువు బాగు చేస్తే ఖమ్మం నగర ప్రజలకు సాయంత్రం సమయంలో ఆహ్లాదంగా గడిపేందుకు ఒక వేదిక దొరికిందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సైతం అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్లాస్టిక్, చెత్త మురికి కాలువలో వేయడం ద్వారా దోమలు వ్యాప్తి చెంది, మన పిల్లలకే డెంగ్యూ వంటి రోగాలు వస్తున్నాయని, మన సంపాదన మొత్తం ఆస్పత్రుల పాలు అవుతున్నదని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి తెలిపారు.

మన పిల్లలను బాగా చదివించుకోవాలని, ఇక్కడ మంచి రెసిడెన్షియల్ పాఠశాలలు, వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ధంసలాపురంకు మురుగునీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సూపర్ స్టార్ కృష్ణ తృతీయ వర్ధంతి..

## గుర్తు చేసుకుంటున్న అభిమానులు.. - శ్రీ సరస్వతి కళాపీఠం ఆధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణ ప్రత్యేక పాటల కార్యక్రమం..

## కార్యక్రమానికి హాజరుకానున్న కృష్ణ మహేష్ ప్రజా సేన ఆల్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరీ..








**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
సూపర్ స్టార్ కృష్ణ..ఈ పేరు తెలుగు సినిమా ఉన్నంత కాలం గుర్తుండిపోయే పేరు. సూపర్ స్టార్ అనే పదానికి నిలువెత్తు నిదర్శనం కృష్ణ.. ఎందరో మహానుభావులతో పాటు తెలుగు సినిమా స్థాయిని పెంచారు. కృష్ణ తెలుగు సినిమాను కొత్త పుంతలు తొక్కించిన కృష్ణ గురించి ఎంత చెప్పిన తక్కువే. నటుడిగా,దర్శకుడిగా, నిర్మాత తన ప్రతిభను చాటుకున్నారు కృష్ణ.. దాదాపు 350కు పైగా సినిమాల్లో నటించి మెప్పించిన సూపర్ స్టార్ కృష్ణ గత మూడేళ్ల క్రితం నవంబర్ 15న గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన మరణంతో సినీ ఇండస్ట్రీ శోకసంద్రంలో మునిగిపోయింది.కృష్ణ మరణం ఆయన అభిమానులతో పాటు మహేష్ బాబుకు తీరని లోటును మిగిల్చింది. నేడు సూపర్ స్టార్ కృష్ణ 3వ వర్ధంతి.ఈ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో శ్రీ సరస్వతి కళా పీఠం(ఎస్.ఎస్.కే.పి) అధినేత్రి శ్రీమతి రోజా మధిర నేత్రుత్వంలో సూపర్ స్టార్ కృష్ణకు సంబంధించిన ప్రత్యేక గీతాల ఆలాపన కార్యక్రమాన్ని గాయని గాయకులతో పెద్ద ఎత్తున చేపట్టబోతున్నారు.ఈ కార్యక్రమానికి కృష్ణ మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి ఖాదర్ గోరి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు.

కృష్ణ వర్ధంతి కావడంతో ఆయనను గుర్తు చేసుకుంటూ అభిమానులు,సినీ తారలు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ లు పెడుతున్నారు.కృష్ణ 1943 మే 31న గుంటూరు జిల్లా, తెనాలి మండలములో బుర్రిపాలెంలో జన్మించారు.అక్కినేని నాగేశ్వరరావును ఆదర్శంగా తీసుకొని సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు కృష్ణ. ఏలూరులో అక్కినేని నాగేశ్వరరావు అభిమానులు ఓసారి ఘనస్వాగతం పలికారు.అది చూసిన కృష్ణ హీరో అవడం వల్లే ఇంత ప్రజాదరణ లభించిందని గ్రహించి తాను కూడా నటుడు కావాలని నిర్ణయించుకున్నారు.

తేనె మనసులు సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కృష్ణ ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించి మెప్పించారు.కృష్ణ 90వ దశకం వరకూ విపరీతమైన బిజీగా ఉండేవారు.రోజులో ఏకంగా మూడు షిఫ్ట్ లు పని చేశారు.కృష్ణ అలాగే ఏడాదికి అత్యధిక సినిమాల్లో నటించి రిలీజ్ చేశారు. కృష్ణ ఏడాదికి కృష్ణ నటించిన10 సినిమాలకు రిలీజ్ అయ్యాయి.కృష్ణ మరణంతో ఇండస్ట్రీ ఒక్కసారిగా మూగబోయింది. 2022 నవంబరు 15న కార్డియాక్ అరెస్ట్ కారణంగా హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.కృష్ణ తన జీవితంలోని ఆఖరి మూడు సంవత్సరాల వ్యవధిలో రెండవ భార్య విజయనిర్మల (2019),పెద్ద కొడుకు రమేష్ బాబు (2022), మొదటి భార్య ఇందిరా దేవి (2022)ల వరుస మరణాలు చూడవలసి వచ్చింది.అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని ప్రేక్షకుల దేవుడిగా నీరాజనాలు అందుకున్న కృష్ణ అమర్ హై..! కృష్ణ వర్ధంతిని పురస్కరించుకుని శ్రీ సరస్వతి కళాపీఠం అధినేత్రి శ్రీమతి రోజా మధిర ఆధ్వర్యంలో ఆయన ప్రత్యేక పాటల కార్యక్రమాన్ని నేడు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నారు.



కళా పీఠం నిర్వాహకురాలు రోజా మధిర

# షంషేర్ శంకర్..

## జూబ్లీహిల్స్ లోను సూపర్..



- ఎమ్మెల్యే వీర్లపల్లి డివిజన్లో రెండవ అత్యధిక మెజారిటీ..
- పూర్తి సమయం కేటాయించి అభ్యర్థి తరపున ప్రచారం..
- కాంగ్రెస్ విజయంలో అత్యంత కీలకపాత్ర..
- యూసఫ్ గూడా డివిజన్ నుంచి మంత్రులు
- పొన్నం, ఉత్తమ్ లతో కలిసి ప్రచారం..
- రాజధానిలో కాంగ్రెస్ కు తొలి విజయం
- ఎమ్మెల్యే శంకర్ కృషిపై సర్వత్రా ప్రశంసలు..










**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి.. అంటూ చిన్నప్పటి చందమామ కథలు అందరూ చదివే ఉంటారు.అంకిత భావంతో అనుకున్న లక్ష్యాన్ని ఛేధించగలిగే బాహుబలులను చూసే ఉంటారు.రాజకీయ ప్రస్థానంలోనైనా, ఎన్నికల వ్యూహాలలోనైనా ఇప్పటిదాకా షంషేర్ శంకర్ అనిపించుకుంటూ వచ్చిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తనకు సంబంధం లేని నియోజకవర్గంలోనూ అడుగు పెట్టి తనదైన ముద్ర వేశారు.తన వ్యూహాలతో ఓటర్లను కట్టిపడేసి తనకు కేటాయించిన డివిజన్ నుంచి అత్యధిక మెజారిటీని తీసుకువచ్చి భేష్ అనిపించాడు. ప్రస్తుతం పార్టీలో ప్రముఖుల ప్రశంసలు అందుకుంటున్నాడు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాత్ర ఇది.ఒక్కసారి ఆయన అడుగులు..సాధించిన విజయం గురించి చెప్పుకుంటే..

### అసెంబ్లీని వదిలి.. రాజధానికి కదిలి..

నిత్యం నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండడం..పట్టణ వార్డుల్లోనూ, నియోజకవర్గంలోని గ్రామాల్లోనూ తిరగడం..సమస్యలు పరిశీలించడం.. రాజధానికి వెళ్లి ముఖ్యమంత్రిని,లేదా సంబంధిత మంత్రులను కలిసి సమస్యలు చెప్పడం.. నిధులు మంజూరు చేయించడం.. ఎమ్మెల్యేగా అధికారం చేతిలోకి వచ్చినప్పటి నుంచి వీర్లపల్లి శంకర్ పోకడ ఇది.తన నియోజక వర్గం మినహాయిస్తే మరే ధ్యాస లేనట్టుగా ఆయన నియోజకవర్గానికి అంకితం అయిపోయారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ఆయన రచించిన వ్యూహాలను గుర్తించిన అధిష్టానం జూబ్లీహిల్స్ లో కూడా ప్రచారం కోసం ఎమ్మెల్యేను వాడుకుంది.యూసఫ్ గూడా డివిజన్ ప్రచారం నిమిత్తం అతనికి అప్పగించింది. అప్పటినుంచి నియోజకవర్గాన్ని వదిలి ఆయన పూర్తి సమయాన్ని జూబ్లీహిల్స్ కు కేటాయించారు. అలాగని నియోజక వర్గాన్ని నిర్లక్ష్యం చేయలేదు.ఒకవైపు ఉదయం వేళ ఇక్కడి పనులను పరిశీలిస్తూ, నాయకుల ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకుంటూనే మరోవైపు ప్రతిరోజు జూబ్లీహిల్స్ కి వెళ్లి తన ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటి ప్రచారాలలో భాగస్వామిగా మారి ఓటర్లకు కాంగ్రెస్ సంక్షేమాల గురించి చెప్పారు.నేతలు, కార్యకర్తల్లోనూ ఉత్సాహాన్ని నింపి వారు ప్రచారంలో చిత్తశుద్ధితో పనిచేసేలా ముందుకు నడిపారు. ద్విచక్ర వాహన ర్యాలీలు,ఇంటింటి ప్రచారాలు,సభలు, సమావేశాలు, సమీక్షలు..ఇలా ఎప్పటికప్పుడు వివిధ కార్యక్రమాల ద్వారా పార్టీ విజయం కోసం నిరంతరం శ్రమించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్,ఉత్తంకుమార్ రెడ్డి లాంటి వాళ్లు అప్పుడప్పుడు వచ్చి ప్రచారాల్లో మెరిసినా పూర్తిస్థాయి సమయాన్ని కేటాయించి గెలుపులో కీలక భాగస్వామి అనిపించుకున్నది మాత్రం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాత్రమే.ఇక ఫలితం విషయానికి వస్తే..

### అదిరిందయ్యా శంకర్..

తనని నమ్మి బాధ్యతలు అప్పగించిన అధిష్టానం అదిరిందయ్యా శంకర్..అనే రీతిలో వీర్లపల్లి ఎన్నికల్లో తన సత్తా చాటాడు. యూసఫ్ గూడ డివిజన్లో కాంగ్రెస్ పార్టీకి 4973 ఓట్ల మెజారిటీ వచ్చింది.అన్ని డివిజన్లతో పోలిస్తే నియోజకవర్గంలో ఇది రెండవ అత్యధిక మెజార్టీ కావడం విశేషం.డివిజన్ పరిధిలో 246 నుంచి 252 వరకు బూత్ లలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇన్చార్జిగా ఉన్నారు.మిగతా వాటికి మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తంకుమార్ రెడ్డి ఇన్చార్జిగా వ్యవహరించారు. అయితే ఈ డివిజన్ నుంచి అత్యధిక మెజారిటీని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సాధించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు తోడుగా మెరుగైన కుర్రాళ్ళు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేశారు.ఎమ్మెల్యే వెంట నిరంతరం ప్రచారానికి వెళ్లారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అక్కడే తిష్ట వేసి రాజీలేని పోరాటం చేశారు.మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు భాగస్వాములు.ఈ ఎన్నికలలో షేక్ పేట డివిజన్ 6000 ఓట్లతో అగ్రస్థానంలో ఉండగా యేసేపు కూడా రెండవ స్థానంలో ఉండటం విశేషం.ఎక్కడికి వెళ్లినా తనదైన ముద్ర వేసే శంకర్ జూబ్లీహిల్స్ ఎన్నికల్లోను అలాంటి ముద్ర వేసి పార్టీ అధిష్టానం లో ప్రతి ఒక్కరి ప్రశ్నలు అందుకుంటున్నారు. దీనిపై ఆయన స్పందించి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని,కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని వారికి తెలియజేయడం జరిగింది అని అన్నారు.కాంగ్రెస్ పాలనను, సోనియా,రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని నమ్మిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ విజయంలో భాగస్వామిగా ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.



### ఎమ్మెల్యే కృషి అనిర్వచనీయం..
### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య

స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో జూబ్లీహిల్స్ ఎన్నికల రంగంలోకి దిగి యూసుఫ్ గూడలో ఒంటిచేత్తో నవీన్ యాదవ్ విజయాన్ని సునాయాసం చేశారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే.చెన్నయ్య సంతోషం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే ఆదేశాలతో తనతో పాటు పట్టణంలో చాలామంది యువకులు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేశారని నవీన్ యాదవ్ గెలుపులో షాద్ నగర్ కాంగ్రెస్ కార్యకర్తల కృషి ఉండడం ప్రశంసనీయమని చేన్నయ్య అన్నారు.

# రాహుల్ రాజకీయ అపరిపక్వత

**నవంబర్15 ప్రజావినికిడి**
బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పులో విపక్షం పట్ల విముఖత ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించడం అన్నది లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రతిపక్ష కూటమి మహాగట్ బంధన్‌కు కేవలం 35 సీట్లు మాత్రమే లభించం ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించినా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. ప్రక్రియ మొత్తం తప్పుగా సాగిందన్నారు. బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా ఎప్పటికప్పుడు వివరిస్తున్నా రాహుల్ మాత్రం మాయలో న ఉంచి బయటపడడం లేదు. కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారనడానికి లేదు. నితీశ్ కుమార్‌కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదు. జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నాలు కూడా ఫలించలేదు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడు గా మాత్రమే పరిగణించారు. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజల విషయాలను ప్రస్తావించడంలో కరాహుల్ విఫలం అయ్యారు. ఇరవై సంవత్సరాల నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనను కూడా గుర్తు చేసుకున్నారు. అయితే అనేక రంగాలలో నితీశ్ పాలనా తీరును కూడా ప్రజలు గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిహారీలు ఓటు వేసిన తీరుతెన్నులకు ఎవరూ సహేతుకమైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. బిహార్ ప్రజలను ఒక ప్రత్యామ్నాయ దార్శనికతతో ఉత్తేజితులను చేయడంలోను, మార్పునకై ఒక ప్రగాఢ ఆకాంక్షను వారి మనసుల్లో నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమేముంది. బిహార్‌లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి. ఎన్నికలు సమీపించిన తరుణంలో బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇకపోతే హామీలు కూడా బాగా పనిచేశాయి. రూ.10వేల నగదు బదిలీ ఓటర్లకు లంచంగా ఇవ్వడమే, సందేహం లేదు. అధికార కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆ వాగ్దానాలు అన్నిటినీ నెరవేరుస్తుందా? చూడాలి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో పురుషులతో (62.8) పోలిస్తే ఓటేసిన మహిళల శాతం (71.6) దాదాపు 9 శాతం ఎక్కువ. ఏవీటిలో ఎక్కువ శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులకే పడ్డాయి. ముఖ్యంగా.. ఎన్నికలకు ముందు ఆగస్టు 29న నితీశ్ సర్కారు ప్రకటించిన 'ముఖ్యమంత్రి



మహిళా రోజ్‌గార్ యోజన'ను గేమ్ చేంజర్‌గా చెప్పొచ్చు. ఆ పథకం కింద.. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు వ్యాపారం చేసుకోవడానికి సీడ్‌మనీ కింద రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. 1.4 కోట్ల మంది బిహారీ మహిళలకు ఈ సొమ్ము సరిగ్గా ఎన్నికలకు ముందు అందింది. అలాగే.. బాలికలకు ఉచిత విద్య, సైకిళ్లు, యూనిఫారాల వంటి పథకాలు, వితంతు పింఛన్ల పెంపు వంటి పథకాలతో మహిళల ఓట్లు పెద్ద ఎత్తున ఎన్డీయేకిపడ్డాయి. ముస్లింలు, యాదవుల(ఎంవై) ఓట్లపై కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గట్టిగా నమ్మకం పెట్టుకుంటే.. వారికి దీటుగా ఎన్డీయే కూటమి మహిళలు–ఈబీసీలు మంత్రాన్ని పఠించింది. బీజేపీ ఒకవైపు సంప్రదాయ అగ్రకులాలవారి ఓట్లపై దృష్టి సారించగా.. జేడీయూ కుర్మీలు, ఈబీసీల ఓట్లపై దృష్టి సారించిందిమరోవైపు.. కూటమిలోని లోక్‌జనశక్తి, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీలు దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టడంలో కీలకపాత్ర పోషించాయి. సీమాంచల్ ప్రాంతంలో ముస్లింల ఓట్లు అత్యధికంగా మజ్లిస్ పార్టీకే పడ్డాయి. ముస్లిం ఓట్లలో చీలిక.. మహాగఠ్‌బంధన్ కు బలమైన పట్టున్న ప్రాంతాల్లో కూడా ఓటమికి కారణమైంది. ఆర్జేడీకి కోర్ ఓట్ బ్యాంకు అయిన యాదవుల ఓట్లు సైతం ఈసారి చీలి.. కొందరు ఎన్డీయేవైపు మొగ్గుచూపినట్టు సమాచారం.

తొలగని జంగిల్‌రాజ్ భయం: బిహార్ ఓటర్లలో చాలామందికి.. ఒకప్పటి జంగిల్ రాజ్ భయం ఇంకా తొలగిపోలేదు. బిహారీలనగానే ఇతరప్రాంతాల్లో ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని.. నితీశ్ పాలనతో ఆ మరక పోయి, బిహార్‌ను గౌరవంగా చూస్తున్నారనే భావన చాలా మంది బిహారీల్లో ఉంది.

ఎప్పటిలాగానే ఈసారి కూడా బిహార్‌లో మోదీ మ్యాజిక్ కొనసాగింది. ఆయన సభలు, సంక్షేమ పథకాలు.. తటస్థంగా ఉన్న ఓటర్లను ఎన్డీయే వైపు సంఘటితం చేయడంలో కీలకపాత్ర పోషించాయి. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 13 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పట్నాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. చొరబాటుదారులకు ఆర్జేడీ–కాంగ్రెస్ మద్దతు ఉందని.. ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకుతిన్నాయని, ఆటవిక పాలన కొనసాగించాయని పదేపదే గుర్తుచేశారు. రాష్ట్రంలోని పెద్దలందరూ ఆర్జేడీ పాలనలో సాగిన అరాచకాల గురించి ఈ తరం యువతకు తెలపాలని పిలుపునిచ్చారు. దీనిపై విస్తృతంగా జరిగిన చర్చ ఓటర్లపై బాగా ప్రభావం చూపింది. ఇవన్నీ విశ్లేషించని రాహుల్ తనదైన ర ఈతిలో విమర్శలు చేయడం ఆయన రాజకీయ అపరిపక్వతను సూచించింది.

## నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

**అనుకోకుండా జరిగిన ప్రమాదమే**

**జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి**

**ప్రమాదంపై ఊహాగానాలు వద్దు**

**: కేంద్ర హెూంశాఖ**

శ్రీనగర్,**నవంబర్15 ప్రజావినికిడి** శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్–యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈ పేలుడు ఉగ్రవాదులు చేసిన దాడి కాదు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగింది" అని స్పష్టం చేశారు. పేలుడుకు సంబంధించిన పరిస్థితులను, దర్యాప్తు వివరాలను ఆయన మీడియాకు వివరించారు.నౌగామ్ పోలీస్ స్టేషన్‌లోని అధికారులు ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఛేదించిన ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన కీలకమైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో



ఉన్న ఈ పేలుడు పదార్థాల నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం శాంపిల్స్ (నమూనాలు) తీస్తున్న సమయంలోనే ఊహించని విధంగా భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పోలీస్ స్టేషన్ భవనం దెబ్బతినడమే కాకుండా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే.. చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు అనుభవించినట్లు స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పేలుడు ధాటికి శిథిలాలు, శరీర భాగాలు వందల మీటర్ల దూరం వరకు ఎగిరి పడ్డాయి.నౌగామ్ ఘటన ప్రమాదమే అని అధికారులు భావిస్తుండగా.. పీపుల్స్–యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. ఈ పీఏఎఫ్ఎఫ్ సంస్థ.. పాకిస్థాన్ ఆధారిత ఉగ్ర సంస్థ జైష్–ఎ–మహ్మద్‌కు అనుబంధంగా పని చేస్తుందని భద్రతా సంస్థలు గుర్తించాయి. అయితే డీజీపీ నలిన్ ప్రభావత్ ఈ ఉగ్ర సంస్థ చేసిన ప్రకటనను ఖండించారు. వారు కేవలం గందరగోళం సృష్టించడానికి, భయాందోళనలు రేకెత్తించడానికి మాత్రమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమ దర్యాప్తులో స్పష్టంగా ఇది సాంకేతిక కారణాల వల్ల జరిగిన ప్రమాదంగా తేలిందని ఆయన బలంగా చెప్పారు. ప్రస్తుతం గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఉగ్ర కుట్ర కోణంలోనూ దర్యాప్తు చేసినప్పటికీ.. ఈ పేలుడు ప్రమాద వశాత్తే జరిగినట్లు తేలిందని వెల్లడించారు. పేలుడుపై కేంద్ర హెూం మంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ పేలుడు ధాటికి 9మంది మరణించగా, 32మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హెూం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు.హరియాణాలోని టెర్రర్ మాడ్యూల్‌పై దర్యాప్తు చేస్తున్న సమయంలో భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నాం. వాటిని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని బహిరంగ ప్రదేశంలో భద్రంగా ఉంచాం. తరువాత వాటిని ప్రామాణిక, నిర్దేశిత విధానంలో ఫోరెన్సిక్, రసాయన పరీక్షకు పంపాం. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు ఉండడం వల్ల గత రెండు రోజులుగా ఈ ప్రక్రియ నిరంతరంగా జరుగుతూనే ఉంది. అయితే ఆ పేలుడు పదార్థాలు చాలా సున్నితమైనవి కావడం వల్ల, నిపుణుల పర్యవేక్షణలో వాటిని జాగ్రత్తగా నిర్వహిస్తున్నాం. అయితే నవంబర్ 14 రాత్రి 11.20 గంటల సమయంలో ప్రమాదవశాత్తు భారీ పేలుడు సంభవించింది. ఈ దురదృష్టకరమైన ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోగా, 27 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ తీవ్రంగా దెబ్బతింది. చుట్టుపక్కల ఉన్న కొన్ని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. పేలుడుకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. దీనిపై ఊహాగానాలు అనవసరమని అన్నారు. ఇంతకు ముందు జమ్మూకశ్మీర్ పోలీస్ చీఫ్ నళిన్ ప్రభాత్ మాట్లాడుతూ, నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడు ప్రమాదవశాత్తు జరిగిందని, ఎలాంటి ఉగ్రదాడి జరగలేదని పేర్కొనడం గమనార్హం.ఇటీవలే ఢిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద భారీ పేలుడు సంభవించింది.

## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

**పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం**

**మొత్తం 9మంది మృత్యువాత**

శ్రీనగర్,**నవంబర్15 ప్రజావినికిడి** : జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మండుగురు మృతి చెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

**సినీ నటుడు రానా దగ్గుబాటి వెల్లడి**

**బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ**



హైదరాబాద్,**నవంబర్15 ప్రజావినికిడి** హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసింది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు. దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. దీంతో వాటి విచారణకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలను సిట్ అధికారులు విచారణ చేశారు. అందులో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

## ఏపీకి వరంగా మారిన బీహార్ విజయం..!

**నవంబర్15 ప్రజావినికిడి**
బీహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి భారీ విజయం దక్కించుకుం ది. మొత్తం 243 స్థానాలకు గాను 208 స్థానాల్లో విజయం దక్కించుకుంది. అయితే.. ఈవిజయానికి ఏపీకి మధ్య లింకు ఉందా? అంటే.. ఉందనే అంటున్నారు పరిశీలకులు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఎన్డీయే కూటమిపై గత కొన్నాళ్లుగా నీలినీడలు కమ్ముకున్నాయి. ఇలాంటి సమయంలో అనూహ్యంగా బీహార్ ఘన విజయం ఆ కూటమికి భారీగా కలిసివచ్చింది. ఏపీ విషయానికి వస్తే.. డబుల్ ఇంజన్ సర్కారుతో ఏపీ దూసుకుపోతోందని సీఎం చంద్రబాబు చెబుతు న్నారు. మంత్రి నారా లోకేష్ మరో అడుగు ముందుకు వేసి.. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు



అంటున్నారు. ఈ క్రమంలో డబుల్ ఇంజన్ సర్కారు ఇప్పుడు బీహార్‌లోనూ విజయం దక్కించుకోవడంతో ఏపీలో మరింతగా బీజేపీ–టీడీపీ–జనసేనలు పుంజుకునే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది. వచ్చే 2029 నాటికి వీరి మధ్య బంధం మరింత పెరుగుతుందన్న అవకాశం కూడా ఉంటుందని చెబుతున్నారు. బీహార్ విజయాన్ని కేవలం ఆ రాష్ట్రానికే పరిమితం చేయడానికి వీల్లేదు. దేశవ్యాప్తంగా ఎన్డీయే కూటములు ఉన్న ప్రభుత్వాలకు కూడా అన్వయించినప్పుడు.. ఆయా రాష్ట్రాల్లోని కూటమి ప్రభుత్వాలకు ఈ విజయం మరింత ఆక్సిజన్ అందిస్తుందన్నది పరిశీలకులు చెబుతున్నమాట. ముఖ్యంగా తటస్థ ఆలోచనలు ఉ న్న ఏపీలో బీహార్ ఫలితం మరింతగా కూటమి నేతలను ఒక్కటి అయ్యేలా చేస్తుందని కూడా చెబుతున్నా రు. కూటమిగా ఉంటేనే విజయం అని చంద్రబాబు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు బీహార్‌లోనూ అదే కూటమి విజయం సాకారం అయిన నేపథ్యంలో వచ్చే ఏపీ ఎన్నికల నాటికి కూడా ఎన్డీయే కూటమి ఇదే విధంగా ముందుకు సాగుతుందన్న అంచనా వేస్తున్నారు. ఎన్డీయే కూటమికి బీహార్ ప్రజలు కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన నేపథ్యంలో ఏపీలో ఆయా పార్టీలు మరింత పుంజుకుంటాయని కూడా చెబుతున్నారు. "ఇప్పటి వరకు ఎలా ఉన్నా.. ఇక నుంచి మాత్రం కూటమి మరింత బలోపేతం అవుతుంది" అని బీజేపీకి చెందిన కీలక నాయకుడు ఒకరు వ్యాఖ్యానించడం గమనార్హం.

# అవతార్-3 వచ్చేస్తోంది..

## రికార్డు స్థాయిలో రన్ టైమ్!



హాలీవుడ్ సంచలన దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టిస్తున్న దృశ్య కావ్యం 'అవతార్' సిరీస్‌కు సంబంధించి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ ఫ్రాంచైజీలో మూడో భాగంగా రానున్న 'అవతార్: ఫైర్ అండ్ ఆష్' సినిమా రన్‌టైమ్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం ఏకంగా 3 గంటల 15 నిమిషాల (195 నిమిషాలు) నిడివితో రానుండటం విశేషం. దీంతో 'అవతార్' సిరీస్‌లోనే ఇది అత్యంత అధిక నిడివి గల చిత్రంగా రికార్డు సృష్టించనుంది.

గతంలో వచ్చిన 'అవతార్' (2009) మొదటి భాగం 2 గంటల 58 నిమిషాలు ఉండగా, రెండో భాగం 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' 3 గంటల 12 నిమిషాల నిడివితో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు మూడో భాగం అంతకుమించిన నిడివితో రాబోతోంది. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 2025 డిసెంబర్ 19న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పండోరా గ్రహం నేపథ్యంలో సాగే ఈ కథలో ఈసారి ఓ కొత్త విలన్‌ను పరిచయం చేయబోతున్నారు. 'వరాంగ్' అనే ఈ పాత్రలో నటి ఊనా చాప్లిన్ కనిపించనుంది. పండోరా జీవధార అయిన ఐవా ను వ్యతిరేకించే తొలి నావి పాత్ర ఇదే కావడం కథలో కీలక మలుపు కానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు జేమ్స్ కామెరూన్ మాట్లాడుతూ.. "గత భాగాలతో పోలిస్తే ఇది మరింత ఉత్కంఠభరితంగా, భావోద్వేగభరితంగా, భారీ స్థాయిలో ఉంటుంది" అని తెలిపారు. సామ్ వర్తింగ్టన్, జోయ్ సల్డానా, సిగోర్నీ వీవర్, కేట్ విన్‌స్లెట్ వంటి పాత తారాగణంతో పాటు కొత్తగా ఊనా చాప్లిన్ కూడా ఈ చిత్రంలో భాగమయ్యారు.

# మహేశ్ బాబు. 'వారణాసి'

## 2027 వేసవిలో రిలీజ్




సూపర్‌స్టార్ మహేశ్ బాబు, ప్రముఖ దర్శకుడు రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రానికి సంబంధించిన మరొక అప్‌డేట్ వచ్చింది. ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రానికి 'వారణాసి' అనే పేరును ఖరారు చేశారు.

ఈ మేరకు, శనివారం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన కార్యక్రమంలో ఈ టైటిల్‌ను పరిచయం చేశారు. ఈ చిత్రంలో మహేశ్ బాబు రుద్ర అనే పాత్రలో కనిపించనున్నారు.

ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి ప్రముఖ తారలు ఈ చిత్రంలో నటిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మహేశ్ బాబు ఫస్ట్ లుక్ విశేషంగా ఆకట్టుకుంది. నందిపై కూర్చుని, చేతిలో త్రిశూలంతో, మెడలో నంది లాకెట్ ధరించి ఆయన స్వారీ చేస్తున్నట్లుగా ఈ చిత్రం ఉంది.

యావత్ భారత సినీ ప్రపంచం అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లోని ప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించిన అతిపెద్ద అప్‌డేట్ వచ్చేసింది. ఎన్నో ఏళ్లుగా ఊరిస్తున్న ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ఖరారు చేసింది. ఈ భారీ యాక్షన్ అడ్వెంచర్‌ను 2027 వేసవి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో శనివారం అట్టహాసంగా నిర్వహించిన 'గ్లోబ్‌ట్రాటర్' ఈవెంట్‌లో ఈ కీలక ప్రకటన చేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ, యువ నిర్మాత ఎస్.ఎస్. కార్తికేయ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత కేఎల్ నారాయణ మాట్లాడుతూ 15 ఏళ్ల తన నిరీక్షణను పంచుకున్నారు. "పదిహేనేళ్ల క్రితం రాజమౌళిగారితో సినిమా చేద్దామని అడిగాను, ఆయన వెంటనే ఒప్పుకున్నారు. కానీ ఇంత సమయం పడుతుందని మేమిద్దరం ఊహించలేదు. ఈ మధ్యలో ఆయనకు 'ఈగ', 'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి భారీ విజయాలు వచ్చాయి. దర్శకుడిగా ఎంతో ఎత్తుకు ఎదిగినా, అప్పుడు ఎలా ఉన్నారో ఇప్పుడూ అలాగే ఉన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు ఆయనకు ధన్యవాదాలు. సూపర్‌స్టార్ కృష్ణగారి లాగే మహేశ్ బాబు కూడా నిర్మాతల హీరో. ఇన్నేళ్లు ఓపికగా ఎదురుచూశారు. ఈ సినిమాలో భాగమైనందుకు ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్, మహేశ్ బాబు గారికి కృతజ్ఞతలు" అని తెలిపారు. ఈ సినిమా సహ నిర్మాత, రాజమౌళి-రమా దంపతుల తనయుడు కార్తికేయ మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. "ఇంత పెద్ద ప్రాజెక్ట్ ఇంత త్వరగా వస్తుందని నేను ఊహించలేదు. ఇందులో పనిచేస్తున్న వారందరూ లెజెండ్స్. ఇది నాకు దక్కిన అదృష్టం. ఈ సినిమాతో భారతీయ సినిమాను ప్రపంచ స్థాయికి, ప్రపంచ ప్రేక్షకులను భారత సినిమా వైపు చూసేలా చేస్తున్నాం. ఈ ప్రాజెక్ట్ కోసం 15 ఏళ్లు వేచి చూసిన కేఎల్ నారాయణ గారికి నా ధన్యవాదాలు" అని కార్తికేయ అన్నారు.ం

# ఐబొమ్మ నిర్వాహకుడు అరెస్ట్..



టాలీవుడ్ నిర్మాతలకి కొన్నాళ్లుగా చుక్కలు చూపిస్తున్న వెబ్‌సైట్ ఐబొమ్మ. ముఖ్యంగా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని విచ్చలవిడిగా ఆన్‌లైన్‌లో తమ వెబ్‌సైట్‌లో పెట్టేస్తుంది ఐబొమ్మ. ఎన్నిసార్లు నిర్మాతలు దీనిపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకూ ఐబొమ్మ కీలక నిర్వాహకుల్ని మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారు. అయితే తాజాగా ఈ కేసులో బిగ్గెస్ట్ బ్రేక్ వచ్చింది. ఐబొమ్మ కీలక నిర్వాహకులు ఇమ్మడి రవిని తాజాగా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దమ్ముంటే పట్టుకోరా షెకావత్.. పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్".. అనే డైలాగ్ పుష్ప 2లో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అయితే ఇదే రేంజ్‌లో తెలంగాణ పోలీసులకి గతంలో ఐబొమ్మ వార్నింగ్ ఇచ్చింది. మమ్మల్ని పట్టుకోవాలని చూస్తే మా దగ్గరున్న ఎంతోమంది సమాచారాన్ని లీక్ చేస్తామంటూ పోలీసులకే ఓపెన్ వార్నింగ్ ఇచ్చారు ఐబొమ్మ నిర్వాహకులు. అయితే ఈ వార్నింగ్‌ని అంతే సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీసులు అప్పటి నుంచి ఐబొమ్మ నిర్వాహకుల్ని పట్టుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లిలో అతడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐబొమ్మ వెబ్‌సైట్‌ని నిర్వహిస్తున్న రవి.. నిన్న ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పక్కా స్కెచ్‌తో రవిని అరెస్ట్ చేశారు. ఐబొమ్మ వెబ్‌సైట్ ద్వారా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని రవి ఆన్‌లైన్‌లో పెడుతున్నాడు. రవి తన భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇక రవి అకౌంట్‌లో ఉన్న రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారట. తెలుగు సినీ నిర్మాతల ఫిర్యాదుతోనే ఈ అరెస్ట్ జరిగింది. దమ్ముంటే పట్టుకోవాలంటూ గతంలో పోలీసులకి కూడా రవి సవాల్ చేశాడు. ప్రస్తుతం సర్వర్లలో ఉన్న పైరసి కంటెంట్‌ని పోలీసులు చెక్ చేస్తున్నారు. గతంలో తమ వెబ్‌సైట్ ద్వారా పోలీసులకి ఐబొమ్మ నిర్వాహకులు వార్నింగ్ ఇచ్చారు. "సినీ ఇండస్ట్రీలో కొంతమంది మాపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ మేం ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు, సబ్‌స్క్రిప్షన్లు వసూలు చేయడం లేదు. మా సైట్లో అన్ని సినిమాలు ఉచితంగానే చూడొచ్చు. హీరోలకు వందల కోట్ల రూపాయలు రెమ్యునరేషన్లు ఇస్తున్నారు. విలాసవంతమైన ట్రిప్పులు నిర్వహించి వాటి భారాన్ని సామన్యులపై వేస్తారా. సినీ ఇండస్ట్రీ నష్టాలకు కారణం మేం కానే కాదు.. నిర్మాతలు, హీరోలే దీనికి కారణం. సినిమా బడ్జెట్లో ఎక్కువ శాతం హీరోల రెమ్యునరేషన్లకే వెళ్లిపోతుంది. విదేశాల్లో షూటింగుల పేరుతో బడ్జెట్‌ని విపరీతంగా పెంచేస్తున్నారు. అదే ఇండియాలో షూటింగ్ చేస్తే ఖర్చు తగ్గుతుంది. అనవసర ఖర్చు పెట్టేసి దాని రికవరీ కోసం ప్రేక్షకుల్ని ఇబ్బంది పెట్టడం ఎందుకు. చావుకి భయపడని వాడు దేనికీ భయపడడు. మేం ఎక్కడున్నా భారతీయుల కోసం మరీ ముఖ్యంగా తెలుగు వాళ్ల కోసం పనిచేస్తూనే ఉంటాం" అంటూ ఐబొమ్మ పోస్ట్ పెట్టింది.

# 'అఖండ 2'లో హిందూ సనాతన ధర్మం యొక్క శక్తి, పరాక్రమాన్ని చూస్తారు: బాలకృష్ణ




నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కలయికలో వస్తున్న పాన్ ఇండియా చిత్రం 'అఖండ 2: తాండవం'. ఈ సినిమాలో హిందూ సనాతన ధర్మం యొక్క శక్తి, పరాక్రమాన్ని చూస్తారని కథానాయకుడు బాలకృష్ణ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను వెంట తీసుకెళ్లి ఈ సినిమాను చూపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ముంబైలో చిత్ర బృందం ఓ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా "రంగ రంగ శంభు లింగ ఈశ్వర" అంటూ సాగే భక్తి గీతాన్ని విడుదల చేశారు. ఎస్.ఎస్. తమన్ స్వరపరిచిన ఈ పాటకు కల్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించగా, శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ అద్భుతంగా ఆలపించారు.

ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ.. "నాది, బోయపాటిది విజయవంతమైన కలయిక. మేమిద్దరం కలిసి చేసిన గత మూడు చిత్రాలు విజయవంతమయ్యాయి. ఇది మాకు నాలుగో సినిమా" అని ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. "ఇది కేవలం సినిమా కాదు, భారతదేశ ఆత్మ. మన ధర్మం. అత్యంత శీతల వాతావరణంలో మేమంతా స్వెటర్లు వేసుకుని చిత్రీకరణలో పాల్గొంటే, బాలకృష్ణ గారు మాత్రం ఒక మామూలు పంచె కట్టుతో నటించారు. అది నటన పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనం. శివయ్యే మా వెనకుండి ఈ సినిమాను పూర్తి చేయించాడు" అని వివరించారు.రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్తా మేనన్ కథానాయికగా నటించగా, ఆది పినిశెట్టి, జగపతిబాబు కీలక పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో తమన్, ఆది పినిశెట్టి, కైలాశ్ ఖేర్, నిర్మాతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్




ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చుని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు.లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది.

## అన్నీ తెలుస నుకుంటే పప్పులో కాలేసినట్లే!

అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు. ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు. తెలిసింది గోరంత అయినా కొండత తెలిసినట్లు అతిగా మాట్లాడుతుంటారు. తాజాగా అలాంటి వారిని ఉద్దేశించి బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. అన్నీ తెలుసని అనుకున్న రోజే తమకు అదే చివరి రోజు అవుతుందని అభిప్రాయపడింది. 'కొందరు తమని తప్పు అంటే ఎంత మాత్రం ఒప్పుకోరు. తామే రైట్ అని బుకాయిస్తారు? చేసిన పని తప్పు అని ఒప్పుకోవడానికి వాళ్లకి ఎంత మాత్రం మనసు రాదు. జీవితంలో ప్రతీ దశకు వర్తింపు: తప్పును స్వీకరించడంలో తప్పముంది? నేనెప్పుడు తప్పుడు, వైఫల్యాల గురించి భయపడను.తప్పులు చేయడం ద్వారా కొత్త విషయాలు తెలుస్తాయి. చేసిన తప్పును మళ్లీ చేయకుండా జాగ్రత్త పడతాం. పిల్లలకు కూడా అంతే నడిచే వయసులో పిల్లలు చాలాసార్లు కింద పడతారు. అలా పడినప్పుడే మళ్లీ లేచి ఎంత బలంగా నడవగలం అన్నది వాళ్లకీ అర్ధమవుతుంది. కింద పడ్డామని భయపడి పైకి లేవడం మానేయరుగా. ఆ క్షణానికి భయపడినా తగిలిన గాయం మానిన తర్వాత మళ్లీ లేచి నడక మొదలు పెడతారు. అందుకే జీవితంలో ప్రతీ దశకు, ప్రతీ వృత్తికి ఇది వర్తిస్తుందని నేను నమ్ముతాను. వారికెందుకో మనసు రాదు: కొన్నిసార్లు తప్పులు కూడా మంచి చేస్తాయన్నారు. 'ఈ విషయాన్ని అనుభవ పూర్వకంగానే తెలుసుకున్నాను. చాలా మంది ఫలానా పని చేసి తప్పు చేసామని ఆక్షణంలో బాధపడినా? తర్వాత అదే రైట్ అవుతుందన్నారు.

## ట్రెండింగ్ లో నెంబర్ వన్ గా రామ్ చరణ్ 'చికిరి' సాంగ్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. ఈ సినిమా నుంచి ఇటీవల విడుదలైన 'చికిరి చికిరి' పాట యూట్యూబ్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన రోజు నుంచే సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటున్న ఈ పాట, తాజాగా 75 మిలియన్లకు పైగా వ్యూస్‌ను, 1.44 మిలియన్లకు పైగా లైక్స్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం యూట్యూబ్ మ్యూజిక్ ట్రెండింగ్‌లో ఈ పాట నంబర్ వన్ స్థానంలో కొనసాగుతుండటం విశేషం.ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ మెలోడీకి ప్రముఖ గాయకుడు మోహిత్ చౌహాన్ తన గాత్రంతో ప్రాణం పోశారు. బాలాజీ అందించిన సాహిత్యం పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చింది. ఈ పాట విజయం సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613